క్లుప్తంగా

నేడు క్రీడా పోటీలు

త్రిపురారం : నిడమనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్-14, అండర్-17 విభాగంలో భాగంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు గెజిటెట్ హెచ్ఎం గౌతమ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 13న బాలురకు, 14న బాలికలకు ఉదయం 9 గంటల నుంచి క్రీడా పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ ఆటల పోటీలకు మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలలు వారి విద్యార్థుల టీంలతో హాజరుకాగలరని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం క్రీడా పోటీలు నిర్వహణ ఉంటుందన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక


క్రీడా పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు

నాగార్జునసాగర్ : ఈ నెల 9న నకిరేకల్ మండలంలోని మంగళిపల్లి వద్ద నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో సాగర్ బీసీ గురుకులంలో చదువుతున్న విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14,15,16వ తేదీల్లో వరంగల్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో విద్యార్థులు అశోక్, అనీల్‌లు పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పిడి అరుణ, పీఈటీ నర్సింహ పాల్గొన్నారు.

నేడు వీధి వ్యాపారులకు నైపుణ్య శిక్షణ

మిర్యాలగూడ టౌన్ : వీధి వ్యాపారులకు మెప్మా, ఫుడ్ కంట్రోలర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం 10:30 గంటలకు వివిధ వృత్తుల వీధి వ్యాపారులకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వీధి వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వేగ నియంత్రణకు బొలార్డ్స్ ఏర్పాటు


బొలార్డ్స్‌లను ఏర్పాటు చేయిస్తున్న ఎస్ఐ రామ్మూర్తి

కొండమల్లేపల్లి : జడ్చర్ల - కోదాడ జాతీయ రహదారిపై కొండమల్లేపల్లి మండలంలోని మూడు చోట్ల కొండమల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో గురువారం వేగ నియంత్రణ కోసం బొలార్డ్స్ ఏర్పాటు చేశారు. మండలంలోని పెండ్లిపాకల ఎక్స్ రోడ్డు, చిన్నఅడిశర్లపల్లి గ్రామ పరిధిలోని శివ గణేశ్ కాటన్ మిల్లు సమీపంలో, పోలీస్ స్టేషన్ వద్ద వేగ నియంత్రణ బొలార్డ్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రమాదాల నివారణకు వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత


లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వేములపల్లి(మాడుగులపల్లి): మాడుగులపల్లి మండల పరిధిలోని కన్నెకల్ గ్రామానికి చెందిన గాయం లక్ష్మిరంగారెడ్డికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.21వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండేటి శంకర్, కాటేపల్లి వెంకన్న, పగిళ్ల వెంకన్న, కటకం చెన్నయ్య, తండు సైదులు, శ్రీరాములు, సత్యనారాయణరెడ్డి, అనిల్‌రెడ్డి, కందుల అంజయ్య, అనంతల వెంకన్న, గంటికంప ఉపేందర్ పాల్గొన్నారు.

సబ్ జూనియర్ ఖోఖో జట్టు కోచ్‌గా నాగేశ్వర్‌రావు

మిర్యాలగూడ : సబ్ జూనియర్ ఖో ఖో బాలుర ఉమ్మడి జిల్లా జట్టుకు కోచ్‌గా దామరచర్ల మండల కేంద్రానికి చెందిన నూకల నాగేశ్వర్‌రావు ఎంపికై నట్లు తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి గురువారం తెలిపారు. ఈనెల 13, 14, 15 తేదీల్లో హైదరాబాద్‌లోని మల్లాపూర్ గ్రౌండ్‌లో రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొనే జిల్లా జట్టుకు కోచ్‌గా నాగేశ్వర్‌రావు బాధ్యతలు నిర్వర్తించునున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావును మాజీ సర్పంచ్‌లు బంటు కిరణ్, అంజిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు సోము సైదిరెడ్డి, బాల సత్యనారాయణ అభినందించారు.

పల్లెలకు అందని ఆర్టీసీ సేవలు

- గ్రామాలకు బస్సు సర్వీసులు రద్దు చేసిన అధికారులు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ప్రయాణికులు


పల్లె వెలుగు బస్సును ఎక్స్‌ప్రెస్ చేసిన ఆర్టీసీ అధికారులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ ఆర్టీసీ డీపో పరిధిలో ఉన్న గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యాలు ఉన్నప్పటికీ ఆర్టీసీ మాత్రం సేవలందించడం లేదు. బస్సులు ఆయా గ్రామాలకు రాకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారు. అధికారులు మాత్రం బస్సులను గ్రామీణ ప్రాంతాలకు నడిపించేందుకు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. మిర్యాలగూడ ఆర్టీసీ డీపో పరిధిలోని త్రిపురారం, అడవిదేవులపల్లి, నిడ్మనూరు, అనుముల, వేములపల్లి, మాడుగులపల్లి, తిప్పర్తి, దామరచర్ల, మిర్యాలగూడ మండలాల్లో సుమారు 100కు పైగా గ్రామీణ ప్రాంతాలను కలుపుకొని బస్సులు నడిచేవి. కానీ ప్రస్తుతం 20నుంచి 30గ్రామాలకు వరకు మాత్రమే తూతూ మంత్రం బస్సులను నడిపి చేతులు దులుపుకుంటున్నారు.

'పల్లె వెలుగు'కు ఎక్స్ ప్రెస్ బోర్డులు

పల్లెల్లోకి వెళ్లే ఆర్టీసీ పల్లె బస్సులు అన్ని ఎక్స్‌ప్రెస్ బోర్డులను ఏర్పాటు చేసి పట్టణ ప్రాంతాలకు తిప్పుతున్నారు. గతంలో కొన్ని గ్రామాల్లోకి సరిగా ఆదాయం రావడం లేదని, మరి కొన్ని ప్రాంతాల్లో రోడ్లు సరిగా లేవని, మరి కొన్ని ప్రాంతాల్లో బస్సులు తిప్పినా ఆదాయం రావడం లేదనే సాకుతో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే బస్సులను పూర్తి స్థాయిలో రద్దు చేశారు. గతంలో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశాల మేరకు ఆర్టీసీ అధికారులు ప్రతిష్టాత్మకంగా వంద రోజుల పాటు చేపట్టిన 'ప్రజల వద్దకు ఆర్టీసీ' అనే కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ అధికారులు మాత్రమే పల్లెల్లో పెట్టకుండా కేవలం మండల కేంద్రాలు, పట్టణ ప్రాంతాలకే పరిమితం చేసి చేతులు దులుపుకున్నారు. ప్రధాన రూట్లల్లో తప్ప ఇతర మార్గాల్లో ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతో విద్యార్థులకు ఇక్కట్లు తప్పేలా లేవు. ఆర్టీసీ బస్సు పాసులను తీసుకున్నప్పటికీ బస్సులు రాని మార్గాల్లో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు నిత్యం పట్టణాలకు వచ్చి వెళ్తున్నారు. దీంతో ప్రైయివేటు వాహనాలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారు. సరైన సమయంలో గమ్యస్థానాలకు చేరడం లేదు.

కొత్త బస్సులు వస్తే పరిశీలిస్తాం



ప్రస్తుతం సాధ్యమైనంత వరకు బస్సులను నడిపిస్తున్నాం. గ్రామాల్లో ఎక్కువ శాతం సొంత వాహనాల్లోనే వెళ్తుండటంతో చాలా వరకు ఆర్టీసీ బస్సులను ఆదరించడం లేదు. రెండు, మూడు నెలల్లో కొత్త బస్సులు వస్తే అవసరమైన ప్రాంతాలకు బస్సులను తిరిగి పునరుద్ధరిస్తాం. తాను ఇటీవల వచ్చినప్పటికీ ప్రస్తుతం నడిచే బస్సులను ఎక్కడ కూడా రద్దు చేయలేదు. వచ్చే బస్సులను బట్టి పూర్తి స్థాయిలో గ్రామీణ ప్రాంతాలకు నడినిపించేందుకు చర్యలు తీసుకుంటాం.

– జి. రాంమోహన్‌రెడ్డి, ఆర్టీసీ డీఎం, మిర్యాలగూడ

నీటి సంరక్షణ పనులు వేగవంతం చేయాలి

- డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి


మాట్లాడుతున్న డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

మిర్యాలగూడ : జలనిధి కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ పనులు వేగవంతం చేయాలని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆయా మండలాల ఎంపీడీఓలతో, ఉపాధిహామీ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ క్లస్టర్ పరిధిలోని అన్ని మండలాల్లో జలనిధి పథకం కింద సహజ వనరుల పరిరక్షణ పనులను సమర్థంతంగా నిర్వహించాలన్నారు. నీటి సంరక్షణ కోసం ఉపాధి హామీ పథకం ద్వారా ఫారంపాండ్స్, రిచార్జ్ ఫిట్స్ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ నెలాఖరు వరకు ప్రతి గ్రామ పంచాయతీలో నీటి సంరక్షణ పనుల్లో పురోగతిని కనిపించేలా ప్రతిపాదనలను రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో ఆయా మండలాల ఎంపీడీఓలు, ఏపీడీ, ఏపీఓలు, టీఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి


సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జిల్లా సాధన సమితి నాయకులు

మిర్యాలగూడ : మిర్యాలగూడ డివిజన్ పరిధిలో పేరుకపోయిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్‌ను జిల్లా సాధన సమితి నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ , సాగర్ నియోజకవర్గాల పరిధిలో నెలకొన్న భూ సమస్యలను, ట్రాఫిక్, గంజాయి, ప్రభుత్వ పథకాలను నిజమైన లబ్ధిదారులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు డాక్టర్ రాజు, శ్రీనివాస్, దశరథనాయక్, రత్‌సింగ్‌నాయక్, శ్రీనివాస్, రవి, జయరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

దాతల సాయం అభినందనీయం


విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందిస్తున్న ఎంఎన్ఓ శ్రీనివాస్

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ప్రభుత్వ పాఠశాలలకు, పేద విద్యార్థులకు దాతలు చేస్తున్న సాయం అభినందనీయమని మండల నోడల్ అధికారి కొనమంచిలి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంయస్) సాధించిన విద్యార్థులకు గురువారం పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడిమెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల నుంచి గత ఎఎంఎంఎస్‌కు ముగ్గరు విద్యార్థులు అర్హత సాధించినట్లు తెలిపారు. దాతలు అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అర్హత సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని ఆయన కోరారు. ఎన్ఎంఎంఎస్‌కు అర్హత సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం డిగ్రీ వరకు ప్రతి ఏటా రూ. 12వేలు నగదును అందిస్తుందని దీంతో ఉన్నత చదువులకు కొంతమేర ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పల్‌రెడ్డి ఫౌండేషన్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృతయ్య, సరోజిదేవి, గౌసియా, అనితాదేవి, వినయ్‌కుమార్, భాను, లక్ష్మీరామ్, వెంకటేశ్వర్లు, రాములు, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నేత సీతారాం ఏచూరికి నివాళి


మిర్యాలగూడ అర్బన్ : సీతారాం ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


మిర్యాలగూడ : దామరచర్లలో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గురువారం మృతిచెందగా ఆయన చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు మిర్యాలగూడ పార్టీ కార్యాలయంలో పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ.. బాల్యం నుంచే కమ్యూనిస్టు భావజాలంతో ముందుకు సాగారని జీవితాంతం కమ్యూనిస్టు ఉద్యమంలో పాలు పంచుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జగదీశ్ చంద్ర, సత్యనారయణ, మంగారెడ్డి, పరశురాములు, శశిధర్‌రెడ్డి, రామ్మూర్తి, అంజాద్, అయ్యూబ్, గాదె పద్మ, గోవర్ధన, పల్లా బిక్షం, నాగేందర్, అరుణ, మాదవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, రాములు, వీజద్, భాషా తదితరులున్నారు.

మిర్యాలగూడ : సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి చెందగా ఆయన చిత్రపటానికి ఆ పార్టీ మండల కార్యదర్శి బైరం దయానంద్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోపి, ప్రకాశ్, బాలకృష్ణ పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి ఆకాల మృతి పట్ల టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాసుల సత్యం గురువారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ఏచూరి మృతి వామ పక్ష ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు.

నాగార్జునసాగర్ : సీపీఎం జాతీయ కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యుడు సీతారం ఏచూరి మరణం తీరని లోటని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్(ఐజేయూ) జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


మిర్యాలగూడ టౌన్: ప్రతిజ్ఞ చేస్తున్న గర్భిణులు, బాలింతలు


తిరుమలగిరి(సాగర్) : అల్వాలలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ విజయలక్ష్మి

మిర్యాలగూడ టౌన్ : ఆరోగ్యానికి పోషకాహారమే శ్రీరామక్ష అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలాకుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపు సెక్టార్ పరిధిలోని అశోక్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ ఈ నెల 30వ ఈతేది వరకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. చిన్నారులకు కథలు తదితర అంశాలపై వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచరు విజయలక్ష్మి, గీత, జ్యోతి, షబానాబేగం, హెల్పర్ విజయలక్ష్మి, రాణి, రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : గర్భిణులు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యానికి పోషకాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వరలక్ష్మి సూచించారు. గురువారం మండల పరిధిలోని చెన్నారం గ్రామ అంగన్‌వాడీ సెక్టార్ పరిధిలోని మంత్రియతండా, వడ్త్యతండా, గాజీనగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహార ప్రాధాన్య, ఆకు కూరలు, పప్పు దినుసులు తదితర పోషకాహార పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఇంద్రావతి, అంగన్‌వాడీ టీచర్లు కౌసల్య, భారతి, జహీరా, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి అన్నారు. పోషన్‌మాసంలో భాగంగా గురువారం మండలంలోని అల్వాల అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు బాణోతు సక్రు నాయక్, పంచాయితీ కార్యదర్శి సైదానాయక్, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, విజయకుమారి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ


రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏడీఏ దేవ్‌సింగ్

మిర్యాలగూడ : అర్హత కలిగిన ప్రతి రైతుకూ రూ.2లక్షల రుణమాఫీ వర్తిస్తుందని ఏడీఏ దేవ్‌సింగ్ అన్నారు. గురువారం మండలంలోని రాయినిపాలెం, జాల్‌బాయితండా గ్రామాల్లో రుణమాఫీకి సంబంధించి కుటుంబసభ్యుల నిర్ధారణను ప్రత్యేక యాప్ ద్వారా నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి రుణమాఫీ కాని రైతులు అధైర్య పడవద్దన్నారు. రైతులు తమ వద్ద ఉన్న పత్రాలను వ్యవసాయాధికారులను అందించాలన్నారు. రైతులు పంటల పొలాలకు సోకిన చీడపీడల నివారణకు వ్యవసాయాధికారుల సూచనలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ సైదానాయక్, ఏఈఓ అఫ్రీన్ తదితరులు ఉన్నారు.

సర్వే 50శాతం పూర్తి

డివిజన్‌లో రుణమాఫీ కాని రైతుల కుటుంబ నిర్ధారణ సర్వే 50శాతం పూర్తయిందని ఏడీఏ దేవ్‌సింగ్ అన్నారు. గురువారం మిర్యాలగూడ మండల ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో రుణమాఫీ కాని సుమారు 6,918 మంది రైతుల ఇంటింటికి వెళ్లి సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. వాటిలో 3,661 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. మండలం, పట్టణంలో రుణమాఫీ కాని 2,741 మంది రైతులు కాగా, అడవిదేవులపల్లిలో 392 మందికిగాను 232మంది, దామరచర్లలో 908 మందికిగాను గాను 397 మంది, వేములపల్లిలో 1177 మందికిగాను 897 మంది, మాడ్గులపల్లిలో 1700 మందికిగాను 1013 రైతుల సర్వే నిర్వహించి వారి కుటుంబ సభ్యుల వివారాలను సేకరించి యాప్‌లో అప్‌లోడ్ చేసినట్లు తెలిపారు.

విష జ్వరాల నుంచి ప్రజలను రక్షించాలి

చింతపల్లి : గ్రామాల్లో విషజ్వరాల నుంచి ప్రజలను రక్షించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుర్మపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో విరాట్ కాలనీ లో గురువారం సీపీఎం శాఖ మహాసభ నిర్వహించారు. విరాట్ కాలనీ గ్రామ శాఖ కార్యదర్శిగా పోలోజీ బ్రహ్మం, కమిటీ సభ్యులు మోహన్ భిక్షమాచారి ,శ్రీనివాసచారి,రాజును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రాములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కంబాలపల్లి ఆనంద్

దుర్వాసనతో చదువుకోలేం!


ముక్కు మూసుకొని స్కూల్ నుంచి బయటకు వచ్చిన విద్యార్థినులు

- పాఠశాల నుంచి వెళ్లిపోయిన విద్యార్థినులు
- మోడల్ స్కూల్ పక్కన కోళ్ల ఫాం తొలగించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా


ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

దేవరకొండ : పాఠశాల పక్కనే ఉన్న కోళ్ల ఫారం నుండి వచ్చే దుర్వాసనతో తాము చదువుకోలేలేమంటూ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఇంటిబాట పట్టారు. దేవరకొండ మండల పరిధిలోని పెంచికల్‌పహాడ్ మోడల్ స్కూల్‌లో దాదాపు 540మంది విద్యార్థులు హైస్కూల్, ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్నారు. ఆ పాఠశాలకు సమీపంలో మూడు నెలల క్రితం స్థల యజమాని కోళ్ల ఫాంను ఏర్పాటు చేశాడు. దీని వల్ల పాఠశాలలో ఉంటున్న తమకు దుర్వాసన వెదజల్లుతుందని దీంతో అనారోగ్యం బారిన పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసన వల్ల ఇటు చదువుకోలేక అటు సరిగ్గా భోజనం చేయలేక ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు. గతంలో పలుమార్లు కోళ్లఫారం తొలగించాలని కోరినప్పటికీ పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆరోపించారు. గురువారం దుర్వాసన అధికంకావడంతో హాస్టల్ విద్యార్థులు మినహా మిగిలిన వారు తమ ఇళ్లకు వెళ్లిపోయారు. కాగా ఈ విషయమై ప్రిన్సిపాల్ సువర్ణను వివరణ కోరగా మోడల్‌స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన కోళ్ల ఫారంను తొలగించాలని గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

మోడల్‌స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన కోళ్ల ఫారంను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కోళ్లఫారం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ పాఠశాల సమీపంలో కోళ్లఫారం ఏర్పాటు చేయడం వల్ల దుర్వాసనతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ ప్రకటించాలి

నల్లగొండ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే డీఏ ప్రకటించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం అన్నారు. గురువారం పట్టణంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే డీఏ ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ నాగిరెడ్డి, లక్ష్మీనారాయణ, నరేష్, సంధ్యారాణి, వెంకట్‌రెడ్డి, యాలాద్రి, అన్సారీ, సురేందర్ పాల్గొన్నారు.

రైల్వే కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

నల్లగొండ రూరల్ : సౌత్ సెంట్రల్ రైల్వేలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికలను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్.లక్ష్మీనారాయణ, హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు దండంపల్లి సత్తయ్యగౌడ్ అన్నారు. గురువారం నల్లగొండ రైల్వే స్టేషన్‌లో ఈనెల 22న హైదరాబాద్‌లో నిర్వహించే రైల్వే కాంట్రాక్టు కార్మికుల సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో రైల్వే కార్మికులు సముద్రాల యాదమ్మ, సైదమ్మ, కోటేశ్వరి, సైదులు, నాగలక్ష్మి, రవి, భాస్కర్, ప్రభాకర్, రాజు, శారద, అజయ్, సాయికుమార్, వీరబాబు, శివకుమార్, పద్మ, పరిపూర్ణచారి పాల్గొన్నారు.


కరపత్రం విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు

కొనసాగుతున్న గణేశుడి నవరాత్రి ఉత్సవాలు


మిర్యాలగూడ : వినాయక విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు


పెద్దవూర : గణనాథుడి శోభాయాత్రలో ఆశ్రమపాఠశాల ఉపాధ్యాయిలు, విద్యార్థులు


త్రిపురారం : కుంకుమార్చన పూజ చేస్తున్న మహిళలు

మిర్యాలగూడ : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని సీతారాంపురం సహారా అపార్ట్‌మెంట్‌లో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద భక్తులకు మహాఅన్నదానం నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చేపూరి నాగరాజు, గుండా రామ్మూర్తిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగయ్య, భాస్కర్‌రావు, ప్రకాశ్, గూడ ఆంజనేయులు, గోపయ్య, ఎల్లయ్య, హరిప్రసాద్, బ్రహ్మదేవర శ్రీనివాస్, గంగాధర్, సైదానాయక్, రాంబాబు, సత్యనారాయణ, రాజారాం పాల్గొన్నారు.

రూ.1,05,116 పలికిన లడ్డూ

గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దామరచర్ల మండలంలోని ఎరనామ్ కాలనీలో వినాయక మండపం వద్ద గురువారం సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు స్వామివారి లడ్డూ వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కొండారపు బ్రదర్స్ రూ.1,05,116కు లడ్డూను వేలంలో దక్కించుకున్నారు.

ఘనంగా వినాయకుడి శోభాయాత్ర

పెద్దవూర : మండలంలోని ఆయా గ్రామాలతో పాటు, మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో గురువారం వినాయకుడి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, విద్యార్థులు డప్పు, చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు చప్పట్లతో ఆ గణనాథుడిని ఘనంగా సాగనంపారు.

వైభవంగా కుంకుమార్చన

త్రిపురారం : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో మహిళలు ప్రత్యేకంగా కుంకుమార్చన వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కుంకుమతో గణపతి పూజించారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనురాధ, శోభ, సరిత, సరోజ, వీరవేణి తదితరులు పాల్గొన్నారు.

చందంపేట : మండలంలోని చిత్రియాల గ్రామంలో ప్రతిష్ఠించిన గణనాథుడి మండపం వద్ద గురువారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ ఆర్థిక సహకారంతో అన్నదానం నిర్వహించారు. అంతకుముందు గణనాథుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వడ్త్య రమేష్‌నాయక్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు ఈ కార్యక్రమంలో రాములుగౌడ్, రామలింగం, అంజయ్య, శంకర్, సత్యనారాయణ, శ్రావణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

చందంపేట : మండలంలోని బొల్లారం గ్రామంలో ప్రతిష్ఠించిన గణనాథుడి లడ్డూ వేలం పాట గురువారం నిర్వహించగా మాజీ సర్పంచ్ పార్వతిమకట్‌లాల్ రూ.48,116కు దక్కించుకున్నారు.